ఆంధ్రజ్యోతి మహబూబ్‌నగర్ శుక్రవారం, 22 ఫిబ్రవరి 2013



# పీయూలో చెక్కబొమ్మల కళా ప్రదర్శన

మహబూబ్‌నగర్ (కల్చరల్): నేటి సమాజంలో స్త్రీలపై జరుగుతున్న నేరాలను కళ్లకు కట్టినట్టుగా పాలమూరు యూనివర్సిటీలో చెక్క బొమ్మలతో కళా ప్రదర్శన నిర్వహించారు. గురువారం యూనివర్సిటీ సెమినర్ హాల్‌లో స్ఫూర్తి థియేటర్ ఆర్ట్స్ హైదరాబాద్, పీయూ 2,3 ఎన్‌ఎస్‌ఎస్ వారి సౌజన్యంతో ఈ ప్రదర్శనను నిర్వహించారు. కార్యక్రమాన్ని ప్రారంభించిన యూనివర్సిటీ ఉప కులపతి ఆచార్య భాగ్యనారాయణ మాట్లాడుతూ నేటి సమాజంలో మనిషి యంత్రాలతో కలసి జీవిస్తున్నారు. పూర్వం బ్రహ్మగారి కథలు, ప్రాచీన కళలను సాంస్కృతిక కార్యక్రమాలు సమాజాన్ని చైతన్య పరిచేవన్నారు. నేటి యువత సినిమాలపై ఏకాగ్రత తగ్గించి ఇలాంటి ప్రదర్శనలతో ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని సూచించారు. స్ఫూర్తి స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ పద్మిని రంగరాజన్ మాట్లాడుతూ తమ బృందం ద్వారా ప్రజలకు చైతన్యం కల్పిస్తున్నట్లు చెప్పారు. ఇలాంటి ప్రదర్శనలతో మూఢనమ్మకాలు, బాల్యవివాహాలు, బాలకార్మిక వ్యవస్థ, వరకట్నంను నిర్మూలించే అవకాశం ఉందని విద్యార్థులు పేర్కొన్నారు. కార్యక్రమంలో యూనివర్సిటీ రిజిస్ట్రార్ వెం కటాచలం, అసోసియేట్ ప్రొఫెసర్ పవన్‌కుమార్, జి.మనోజ్, ఎన్‌ఎస్‌ఎస్ సమన్వయ కర్త శ్రీనాథచారి, గౌసిమోహిద్దీన్, అరుంధతి, అర్జున్, భూమయ్య, గాలెన్న, రంగప్ప, సంధ్య, మార్జహాన్ తదితరులు పాల్గొన్నారు.

**Andhra Jyothi February 22, 2013, Friday Mahaboobnagar District Edition**

## Rod Puppetry Play at Palamoor University

At Palamoor University-Rod Puppetry Play on today's 'women sexual harassment' by Sphoorthi Theatre, Hyderabad in association with Palamoor University NSS Unit 2 & 3. Vice-Chancellor Professor Bhagyanarayana gave a speech that today 'man has become one with the machine'. Traditional folk art forms and story telling not only entertained people but educated them. Such art froms though in decaying stage, but happy that some are still striving to keep this art form alive. Sphoorthi Theatre Director Padmini Rangarajan spoke about 'Puppetry and its application to modern society in addressing issues like early child marriage, superstitious and child labour issues and so on'. Palamoor University Registrar and University Teaching staff along with the students watched puppet play and expressed their views.